


## గ్రూప్ 2లో ప్రతిభ కనబరిచిన రాచకట్ల గమన్ గంగపుత్ర

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మార్చి15: హనుమకొండలోని స్నేహానగర్ కు చెందిన రాచకట్ల గమన్ గంగపుత్ర ఇటీవలే విడుదలైన గ్రూప్ 2 రాత పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట స్థాయిలో 51వ ర్యాంకు,బిసిఏ జోన్ 3లో మొదటి ర్యాంక్ పొందిన సందర్భంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర రాచకట్ల గమన్ గంగపుత్రను వారి స్వగృహములో కలిసి పుష్పగుచ్ఛము అందచేసి అభినందనలు తెలిపారు.తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుతూ...రానున్న రోజులలో రాచకట్ల గమన్ గంగపుత్ర సివిల్స్ లక్ష్యముగా సాధన చేస్తూ ఐఏస్ సాధిచించి గంగపుత్ర యువతకు స్ఫూర్తి ప్రదాతగా నిలవాలని అభిలాషించారు.


## సంజీవపురం వేంకటేశ్వరస్వామి గుడి చైర్మన్‌గా రాఘవేందర్ గౌడ్‌కి ఘన సన్మానం



తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్15: సంజీవపురం వేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్‌గా శ్రీ రాఘవేందర్ గౌడ్ గారు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ ఆయనను ప్రత్యేకంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు భక్తులు, బీసీ సంఘాల ప్రతినిధులు హాజరై, కొత్త చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ, “భక్తుల సేవ, ఆలయ అభివృద్ధి మా ప్రధాన లక్ష్యాలు. నేను ఈ బాధ్యతను ఎంతో గౌరవంగా స్వీకరిస్తున్నాను. భక్తుల సౌకర్యాలు మెరుగుపరిచే విధంగా పనిచేస్తాను” అని పేర్కొన్నారు.బీసి సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ, “రాఘవేందర్ గౌడ్ నాయకత్వంలో ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందని నమ్మకం ఉంది. ఆయనకు మద్దతుగా మనమందరం కృషి చేయాలి” అని తెలిపారు.

## అంగన్ వాడిలా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

తొలి అక్షరం/పెద్దపల్లి: మార్చి 15: అంగన్ వాడి టీచర్లకు, హెల్పర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు అంగన్వాడి టీచర్లకు 18 వేల రూపాయలు వేతనం ఈ బడ్జెట్ లోనే ప్రకటించాలని మే నెల అంతా సెలవులు ప్రకటించాలని, ఐసిడిఎస్ ని నిర్వీర్యం చేసే పిఎం శ్రీ ఉపసంహరించాలని, రిటైర్మెంట్స్ బెనిఫిట్స్ జీవో వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఈ నెల17 పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగే ధర్నా కార్యక్రమాలలో అంగన్వాడీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలంగాణ అంగన్ వాడి హెల్పర్స్ యూనియన్‌సిఐటియు జిల్లా అధ్యక్షురాలు వనజారాణి, ప్రధాన కార్యదర్శి జ్యోతి,సిఐటియు జిల్లా నాయకులు గణేష్,జి.రవి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిడీపీఓ ఆఫీసులో లెటర్ ఇవ్వడం జరిగింది.



## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ యాకుబ్ అకాల మరణం పార్టీకీ తీరని లోటు




తొలి అక్షరం/పెద్దవంగర మార్చి 15: మండలంలోని అవుతాపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ యాకుబ్ అకాలమరణంఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి పరామర్శ. అవుతాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గ్రామ మాజీ సర్పంచ్ మహ్మద్ యాకుబ్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఈ విషాదకర ఘటన గురించి తెలుసుకున్న పాలకుర్తి శాసన సభ్యురాలు హనుమాన్ల యశస్విని రెడ్డి , నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఈరోజు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రఘాఢ సానుభూతిని తెలియజేశారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ మహ్మద్ యాకుబ్ గ్రామానికి, కాంగ్రెస్ పార్టీకే కాకుండా, సామాజిక సేవలో కూడా ఎంతో ముఖ్యమైన పాత్ర పోషించారు. ఆయన గ్రామాభివృద్ధికి చేసిన కృషి చిరస్మరణీయంగా ఉంటుంది. ఆయన ఆకస్మిక మృతి మా అందరికీ తీరని లోటు. ఆయన కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇస్తున్నాను. వారి కుటుంబానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నాం” అని తెలిపారు.నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.మహ్మద్ యాకుబ్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా ఎంతో విశ్వసనీయంగా, నిబద్ధతతో పనిచేశారు. ఆయన నాయకత్వంలో గ్రామ అభివృద్ధికి అనేక కృషులు జరిగాయి. ఆయన లేని లోటు పూడ్చలేనిది. వారి కుటుంబం ఇలాంటి విషాదాన్ని దాటి ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. ఏ అవసరం వచ్చినా, కాంగ్రెస్ పార్టీ మరియు నాయకత్వం వారి కుటుంబానికి అన్ని విధాలా సహకరించడానికి సిద్ధంగా ఉంటుంది” అని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పాల్గొని, మహ్మద్ యాకుబ్ గారికి తమ నివాళులు అర్పించారు

## మండల కేంద్రంలో గరుడ వాహనంపై గడపకు గడపకు శ్రీవారి రథోత్సవం

- కనుల పండువగా చక్రస్నానం
- మంగళారతితో మహిళలు
- స్వామివారి దర్శనం
- భారీగా తరలివచ్చిన భక్తులు
- బోనాలు నృత్యాలతో ఆటపాటలు
- గడప గడపకు స్వామివారి దర్శనం







తొలి అక్షరం/నర్సింహులపేట,మార్చి15: మండల కేంద్రంలోని ఇంద్ర కీలాద్రిపై అవతరించిన శ్రీ పద్మావతి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రధానమైన రథోత్సవాన్ని మండల కేంద్రంలో శనివారం రాత్రి కనుల పండువగా నిర్వహించారు.శ్రీవారి రథోత్సవంలో స్వామివారు శ్రీదేవి,భూదేవి సమేతంగా గడప గడపకు గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు.రథాన్ని మేళ తాళాలతో ఊరేగింపు చేశారు.గ్రామస్తులు వాకిళ్లలో ముగ్గులు వేసి మంగళ హారతులతో స్వామి వారికి స్వాగతం పలికి కొబ్బరికాయలు కొట్టారు.ప్రధాన అర్చకులు నందానాచార్యుల బృందం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీ ర్వచనాలు చేశారు.నృత్యాల హోరుతో మండల కేంద్రం మార్మోగింది. వార్షిక బ్రహ్మోత్సవాల ముగియింపు సందర్భంగా స్నపన తిరుమంజనం,చక్రస్నానంలో పాలు,పండ్లు,పెరుగు,తేనె వివిధ రకాల పండ్ల రసాలు పసుపు చందనంతో కలిపిన నీళ్లతో నారికేల జలాలు పంచామృతాలతో ఘనంగా నిర్వహించారు.అనంతరం పుష్పయాగం కనుల పండువగా సాగింది.పుష్పయాగంలో రకరకాల పూలతో శాస్త్రోక్తంగా నేత్రపర్వంగా నిర్వహించారు.పుష్పయాగంలో దాతలు తల్లాడ రమేష్ దంపతులు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో ప్రధాన అర్చకులు నందానాచార్యులు, రాంబాబు దేవస్థానం ఈవో వేణుగోపాల్. జూనియర్ అసిస్టెంట్ మార్కా శేఖర్. ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ద

## తెలంగాణ బీసీ మహాసభ ఆధ్వర్యంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పుట్టినరోజు వేడుకలు





తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్15: రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే ని కలిసి శాలువాలతో పూలమాలతో సన్మానించి మరియు శ్రీశైల మల్లికార్జున స్వామి లడ్డు ప్రసాదం అందజేశారు.ఈ పుట్టినరోజు వేడుకలు తెలంగాణ బిసి మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ , బీసీ మహాసభ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు కటికె కృష్ణాజి , రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షులు ఏవీఎం శ్రీధర్ వర్మ, మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నాయకుడు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే తత్వం అందరిని సమాన దృష్టితో ప్రజలతో మమేకమై ఉంటారని అన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ బీసీ మహాసభ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు నాయకులు తుపాకుల శేఖర్ శివ, రాజు గౌడ్, కార్తీక్ వర్మ వివేక్ తరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంపై పెద్ది సుదర్శన్ రెడ్డి ఫైర్

- కొమ్మాల జాతర నిర్వహణలో ప్రభుత్వం విఫలం
- కాంగ్రెస్ పార్టీ నాయకులను నెత్తిన పెట్టుకు మోస్తున్నపోలీసులు
- పోలీసుల ఏకపక్ష వైఖరిని ఖండిస్తున్నా
- లాఠీ చార్జి చేసిన పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలి



తొలిఅక్షరం/మార్చి 15(నర్సంపేట): దుగ్గొండి మండల కేంద్రంలోని గిర్నిబాయి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొమ్మాల జాతర లో పోలీసుల వైఖరిని తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... పోలీసు వారు నిర్ణయించిన కాలమాన ప్రకారమే ఉదయం 11 గం.ల వరకు బీఆర్ఎస్ ప్రభ బండ్లను పంపిస్తమని చెప్పి మాట తప్పారు అని అప్పటివరకు బీఆర్ఎస్ కార్యకర్తలు ఓపికగా ఎదురుగా చూసినా లాఠీచార్జ్ చేయటం హేయమైన చర్య అని అన్నారు. అంతేకాకుండా వేలాది మంది భక్తులు ఎదురు చూస్తుంటే కాంగ్రెస్ ప్రభ బండ్లకు మాత్రమే వత్తాసు పలుకుతూ..తాత్సారం చేస్తుంటే ప్రశ్నించిన బీఆర్ఎస్ కార్యకర్తల పై లాఠీచార్చ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ..ఈ రోజు చర్యలకు తప్పక ప్రతిచర్యలుంటయ్అని హెచ్చరించడం జరిగింది ఈ సందర్భంగా అక్రమంగా లాఠీచార్జ్ చేసిన బి.ఆర్.ఎస్ కార్యకర్తలకు.. క్షమాపణ చెప్పకుంటే పరిహాసనం తప్పదుఅని హెచ్చరించారు అంతేకాకుండా.గత కొన్ని నెలలుగా పోలీస్ అదికారుల చర్యలు, దాష్టికాలు,దాడులపై పోలీస్ కమీషనర్ కు నేను స్వయంగా లేఖ ద్వారా,బాదితులు పిర్యాదుల ద్వారా విజ్ఞప్తి చేసినా పట్టింపు శూన్యం అని గుర్తు చేశారు.అలాగే పోలీసులు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే బీఆర్ఎస్ ఒప్పుకున్నా ఆలస్యమైనా ఓపికతో వ్యవహరించిన బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేయటం పోలీసుల ఏకపక్ష వైకరికి నిదర్శనంఅని భక్తులపై లాఠీలతో పోలీసులుదాడిచేయడం.AK47తో సహ ఇతర ఆయుదాలను లోడ్ చేసి బెదిరించడం,భయభ్రాతులకు గురిచేసేవిదంగా పోలీస్ అధికారులు వ్యవహరించడం సోషనియం అని,అడవిలో నక్సలైట్లను కుంబింగ్ నిర్వహించినట్టు భక్తులపై ఆయుదాలను ఎక్కుపెడుతూ ప్రభుత్వం ఆజ్ఞతో పోలీసులు చర్యలు చేయడం తీవ్రంగా బి ఆర్ ఎస్ పార్టీ తరఫున వ్యతిరేఖిస్తున్నాం అన్నారు10 ఏండ్లలో ఎన్నడూ లేని నిర్బందాలను చూస్తున్నాఅని .. లా%డ%ఆర్డర్ పూర్తి విఫలమైందిఅని. ప్రజలకు కాంగ్రేస ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే,పోలీస్ ఉన్నతాదికారులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. అని డిమాండ్ చేశారు ప్రభ బండ్లు,జాతర వేడుకలకు అఖిలపక్షం మీటింగ్ పెట్టి అనుమతి ఇచ్చారు..తిరిగి బీఆర్ఎస్ పై వాళ్ళే లాటీ చార్జ్ చేసారు. అంతేకాకుండా దీచనీపై ఉన్నతాదికారులు స్పందించాలిఅని లేదంటే తీవ్ర పరిణామాలుంటాయి. హెచ్చరించడం జరిగింది.

## జర్నలిస్టులు తన్వి యాదవ్, రేవతిలను తక్షణమే విడుదల చేయాలి

- చంచల్ గూడ జైల్లో జర్నలిస్టులతో మీలాకత్ అయిన బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈటె గణేష్



తొలి అక్షరం/షాద్ నగర్,మార్చ్15: రైతుబంధు రావడంలేదని రైతులు ఆగ్రహించిన తీరును ప్రజలకు చూపించిన మహిళా జర్నలిస్టులు తన్వి యాదవ్, రేవతిలను తక్షణమే విడుదల చేయాలని బీఆర్ఎస్ యువ నాయకుడు వై.రవీందర్ యాదవ్, జడ్పీ వైస్ చైర్మన్ ఈటె గణేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఉదయం చంచల్ గూడ జైల్లో ఉన్న జర్నలిస్టులు తన్వి యాదవ్, రేవతిలతో మిలాఖత్ అయిన అనంతరం మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టులు ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలిపే బాధ్యత ఉంటుందని, ఇందులో భాగంగానే ఓ రైతు రైతుబంధు రాకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం తీరును తమ యూట్యూబ్ ఛానల్లో ప్రచురిస్తే వారిపై అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేయడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులపై తప్పుడు కేసులు నమోదు చేయడాని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ వేధింపులను ఎదుర్కొంటున్న జర్నలిస్టులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు నవీన్ పులిజాల, గుడ్డు యాదవ్, దుమ్మని నవీన్, రాజశేఖర్, శ్రీను, పరుశురాం తదితరులు ఉన్నారు.

## రేషన్ డీలర్ల కమిషన్ల నిధులను విడుదల చేయండి

- శాసనమండలిలో మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్15: గత మూడు నెలలుగా కమిషన్ల నిధులు రాక రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి శనివారం శాసనమండలిలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రూ. 70 కోట్లకు పైగా నిధులు బకాయిలు ఉన్నాయని, ఇటీవలనే చేగుంటలో రేషన్ డీలర్ ప్రభాకర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని, నిధులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ రేషన్ డీలర్లకు 5000 వేతనం, 300 కమిషన్ ఇస్తామని ఎన్నికల సమయం చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. గురుకుల పాఠశాలలో విద్యార్థుల అవస్థలు కొనసాగుతూనే ఉన్నాయని, విద్యార్థులు అనారోగ్యాల బారినపడి చెందుతున్నారని, ఫుడ్ పాయిజన్ అయ్యి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలల పురోగతిపై దృష్టి సారించాలని సూచించారు. గురుకుల పాఠశాలలో ముఖ్యంగా పేద విద్యార్థులు చదువుతారనే విషయాన్ని గ్రహించి, వాళ్లకు పౌష్టికాహారాన్ని ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.



